


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 274. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ శుక్రవారం.18.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడిక్కడ భారత మండపం 'ఉర్జా మంథన్ 2025' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. "హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్‌లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు. "సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలి"



అని కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు.

## చాలా సున్నితమైన విషయం

న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు ఉరిశిక్ష వ్యవహారం చాలా సున్నితమైన విషయమని కేంద్ర విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. అయితే ఈ కేసు పరిష్కారం కోసం అన్ని సహాయాలను అందిస్తున్నామని తెలిపింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు. యెమెన్‌లోని స్థానిక అధికారులతో స్నేహపూర్వక సంప్రదింపులు జరుపుతున్నామని, నిమిష ప్రియ కుటుంబానికి సహాయం చేయడానికి ఒక న్యాయవాదిని నియమించామన్నారు. నిమిష ప్రియ కుటుంబం, బాధిత కుటుంబ మధ్య ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం సమిష్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కేరళలోని పాలక్కడ్‌కు చెందిన 38 ఏళ్ల నిమిష ప్రియ యెమెన్‌లో ఒక హత్య కేసులో దోషిగా



తేలడంతో ఆమెకు స్థానిక కోర్టు ఆమెకు మరణ శిక్ష విధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నెల 16న అమలు కావాల్సిన ఉరిశిక్ష ప్రస్తుతానికి వాయిదా పడింది. హత్యకు గురైన వ్యక్తి కుటుంబానికి పరిహారంగా కొంత మొత్తం అందజేసేందుకు నిమిష ప్రియ బంధువులు సంసిద్ధత వ్యక్తం చేశారు. క్షమానిధి (బ్లడ్ మనీ)గా పరిగణించే ఈ మొత్తాన్ని స్వీకరించేందుకు వారు అంగీకరిస్తే నిమిష ప్రియకు ఉరిశిక్ష నుంచి క్షమాభిక్ష లభించేవీలుంది. కానీ హత్యకు గురైన వ్యక్తి సోదరుడు బ్లడ్ మనీకి తాము అంగీకరించే ప్రసక్తే లేదని, ఆమెకు ఉరిశిక్ష పడాల్సిందేనని ఇటీవల సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో నిమిష ప్రియ పరిస్థితి మళ్లీ కష్టాల్లో పడినట్లు అయ్యింది. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ జోక్యం కీలకంగా మారింది.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పుల్కల్ :అమృత్ తెలంగాణ: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లాలోని సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గంలోని పుల్కల్, చౌటకూర్, ఆందోల్ మండలాల్లో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సాగు కోసం సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టుకు ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు నిండుతాయన్నారు. సింగూరు నుంచి ఆయ కట్టుకు నీరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలోని రెసిడెన్షియల్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలను మంత్రి దామోదర రాజనర్సింహ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చనున్నట్టు తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లోని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో శానిటేషన్‌పై దృష్టి పెట్టడంతో



పాటు, సీఎస్ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆందోల్ ఆర్డీఓ పాండు, తహసీల్దార్ కృష్ణ. ఇరిగేషన్ అధికారి నాగరాజు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, గోవర్ధన్, మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, యూత్ అధ్యక్షులు ఉదరు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఢిల్లీ సమావేశంలో మొదట చర్చించిందే బనకచర్లపై అని తెలిపారు. బనకచర్ల, బీసీ రిజర్వేషన్ల మీద ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని ఆమె డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. సీఎం, ఇరిగేషన్ మినిస్టర్ కలిసి గోదావరి నీళ్లను ఏపీ సీఎం చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇచ్చారని మండిపడ్డారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నారని విమర్శించారు. తన కాలేజ్ టీడీపీ అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఇంకా కాలేజీలో ఉన్నట్టే నీళ్లను కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. రేవంత్ చర్యలతో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు.

టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని, కేఆర్ఎంబీ ఏపీలో ఉ



ండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ఇచ్చే కమీషన్ల కోసమే రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగల్ ఇచ్చారని ఆరోపించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే ఢిల్లీలో కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో జరిగిన అనధికారిక సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారని కవిత విమర్శించారు. బనకచర్లను ఆపేందుకు తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేస్తామని ఆమె ప్రకటించారు. కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామని తెలిపారు.

ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడనీ, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశాననీ, ఆయన ఎవరో తనకు తెలియదనీ, ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని కవిత చెప్పారు.

## 'కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం'

హిమాయత్ నగర్ : అమృత్ తెలంగాణ: కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రతి ఏడాది మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. నిజాం కళాశాల, రాష్ట్ర మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ నిజాం కళాశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం నిర్వహించిన 'లింగ సమానత్వం-లింగ స్పష్టత' అవగాహన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఆర్థిక స్వతంత్రత కల్పించడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడు లింగ వివక్ష సమస్య నివారించే అవకాశం ఉంటుందన్నారు. విద్యా సంస్థలు లింగ సమానత కలిగిన సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కృషి వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారత రక్షణ, సమగ్ర అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కలిగి ఉందన్నారు. మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర పథకాలు ప్రవేశపెట్టినట్ట తెలిపారు. తాను నిజాం కళాశాల పూర్వ విద్యార్థి అని నాటి రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు. దేశానికి గుర్తింపు తీసుకువచ్చిన శాస్త్రవేత్తలు, ఐఏఎస్, రాజకీయ నాయకులు, సినీ నటులు, సామాజిక ఉద్యమకారులు, ఇతర నాయకులను తయారు చేసిన సంస్థగా నిజాం కళాశాలకు



చరిత్ర ఉందన్నారు. తన మాతృ విద్యా సంస్థ అభివృద్ధి కోసం ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న నిధుల గురించి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షులు నేరెళ్ల శారద, కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్, అధ్యాపకులు కవిత, ఉదయరాణి, సుధామహాలక్ష్మి, కె.రేవతి, జి.పద్మ, ఉమాదేవి, ఈశ్వరిబాయి, షాహిన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం

నర్సాపూర్: అమృత్ తెలంగాణ: లక్ష మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణమండపంలో ప్రభుత్వం నుంచి నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల, కళ్యాణ లక్ష్మి చెక్కులు , మహిళలకు బ్యాంకు లీకేజ్ రుణాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు గాని ఇందిరమ్మ ఇండ్లు గాని ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి




నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల్లో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.

తను మెదక్ జిల్లా ఇన్చార్జిగా ఉన్నందున సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూస్తానని అన్నారు. అనంతరం మహిళలకు బ్యాంకు లీకేజ్ కింద 47 కోట్ల చెక్కులు, నూతనంగా మంజూరైన 2508 రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, ఆర్డిఓ మైపాల్ రెడ్డి, ఆయా మండలాల తాహాశీల్దారులు ఐకెపి సిబ్బంది మహిళలు ఉన్నారు.

## తెలంగాణకు అన్యాయం చేస్తే ఊరుకోం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తానంటే ఊరుకునేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏ నీళ్ల కోసమైతే కేసీఆర్ పోరాటం చేశారో ఆ నీళ్లను రేవంత్ రెడ్డికి ఏపీకి ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఒక్క ఫోన్ కాల్‌తో భయపడి ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రహస్య ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ ఏర్పాటుపై పరస్పర భిన్నమైన ప్రకటనలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారో లేక ఏపీ సీఎం చంద్రబాబు అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని చర్చించి తేల్చాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. బనకచర్లపై పచ్చి అబద్ధాలు మాట్లాడిన సీఎం తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయకుండా కేంద్ర




ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యమంత్రి ఎందుకెళ్లారని ప్రశ్నించారు. కాళేశ్వరం మేడిగడ్డ దగ్గర పంపులు ఆన్ చేయకుండా గోదావరి జలాలను కిందకు వదిలే కుట్రను రేవంత్ ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్.భాస్కర్ రావు, గాదరి కిషోర్ కుమార్, బీఆర్ఎస్ నేతలు ఒంటెద్దు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## హెచ్‌సీఏలో నిధుల గోల్‌మాల్ ఐదుగురిని ప్రశ్నిస్తున్న సీఐడీ

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో చోటు చేసుకున్న కోట్లాది రూపాయల నిధుల గోల్‌మాల్‌పై సీఐడీ అధికారులు తమ కస్టడీలో ఉన్న ఐదుగురు నిందితులను నిశితంగా ప్రశ్నిస్తున్నారు. ఈ కుంభకోణంపై దర్యాప్తును చేపట్టిన సీఐడీ.. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, కోశాధికారి శ్రీనివాస్‌రావు, సీఈవో సునీల్, గౌలీపుర క్రికెట్ అసోసియేషన్ నాయకులు రాజేందర్‌యాదవ్, ఆయన భార్య కవితలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరిని విచారించటానికి ఆరు రోజుల పాటు కోర్టు అనుమతించటంతో సీఐడీ అధికారులు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

# ముధోల్ ప్రభుత్వ డిగ్రీకళా శాలలో ఖాళీపోస్టులను భర్తీ చేయండి

## ఉన్నత విద్యామండలి చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ఉన్నత విద్యా మండలి చైర్మన్ ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్,

నిర్మల్ జిల్లా ముధోల్ జులై 17 అమృత్ తెలంగాణ ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి ని కోరారు. ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన చైర్మన్ కు వినతి పత్రాన్ని అందించారు. కళాశాలలో థర్డ్ ఇయర్ ప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని, దానికి అనుగుణంగా లెక్చరర్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను నియమించాలన్నారు. దీనికి చైర్మన్ స్థానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్దోల్ల విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేష్, మాజీ సర్పంచ్ అనిల్, నాయకులు ధర్మ పురి సుదర్శన్, తాటివార్ రమేష్, సంజీవ్ తో సౌంప్లీ రమేష్, పండిత్ రావ్ తదితరులున్నారు.

# కష్టపడి పని చేసి టిడిపి పార్టీని బలోపేతం చేద్దాం..

## తెలంగాణలో టీడీపీ బలోపేతంపై త్వరలో యాక్షన్ ప్లాన్..

## టిడిపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాజు

నిర్మల్ జిల్లా బైంసా ముధోల్, జులై 17 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం తెలంగాణ పార్టీ బలోపేతంపై టీడీపీ అధినేత,ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు.భైంసా: పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టీడీపీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ హైదరాబాద్‌లో పుట్టిందన్న విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు జాతి కోసమే ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతాన్ని చాలా అభివృద్ధి చేశారని చెప్పారు.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో టిడిపి నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేశారు అలాగే తెలంగాణలో జరిగే జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో యువకులు పోటీ చేయాలని చెప్పారు.పార్టీ బలోపేతంపై త్వరలో యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తామన్నారు.కార్యకర్తల మనోభావాల ప్రకారమే పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని.పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలు నాయకులు తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలి.ప్రతిఫలం అతి త్వరలోనే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన.



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : బాలశక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యత కిందికి వస్తాయన్నారు. బ్యాంకుల్లో ఉపయోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సివిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

తాడ్వాయి :అమృత్ తెలంగాణ: మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను ఉన్నతాధికారులు తనిఖీ చేసి చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి సీనియర్ అసిస్టెంట్ నాగేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 9300 కోట్ల స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మండలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు పైన వర్షానికి మీరు చిమ్మట పడుతున్నట్లు తెలిపారు. మిస్ చార్జీలను కూడా పెంచి విడుదల చేయాలన్నారు.తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని తెలిపారు. మండలంలోని విద్య సమస్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మంకిడి సాయి చైతన్య, కార్యదర్శి తౌసిఫ్ ఖాన్, విద్యార్థి నాయకులు హర్షవర్ధన్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ పై మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఆదివాసీ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు డిజిటల్ మైక్రోఫైనాన్స్ కు ఎటువంటి సంబంధం లేదని ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ గురువారం సాయంత్రం మాట్లాడుతూ. బీఆర్ఎస్. బీజేపీ నాయకులకు పని పాట లేకుండా అభివృద్ధి పదంలో తెలంగాణాలోనే ముందుకు ఖానాపూర్ ను అభివృద్ధి పదంలో తీసుకెళ్తున్న నాయకుడు భోజ్జు పటేల్ పై కొంత మంది బిజెపి బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకొని వెంటనే ఎమ్మెల్యే గారికి క్షమాపణ కోరాలని అన్నారు. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ నిరుద్యోగులకు మోసం చేస్తున్న చైర్మన్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే భోజ్జు పటేల్ పైన ఎంతటి వర్యానా సోషల్ మీడియా లో పార్టీ వరయైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచరిస్తున్నాము

# ఉపాధ్యాయుల సర్దుబాటులో టీచర్ బదిలీ పై రేగుంట గ్రామస్తుల నిరసన

అమృత్ తెలంగాణ మల్లాపూర్ జూలై 17 ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా రేగుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలిని రేగుంట గ్రామానికన్నా తక్కువ విద్యార్థులున్న పాఠశాలకు బదిలీ చేయడాన్ని నిరసిస్తూ రేగుంట గ్రామస్తులు పేరెంట్స్ రేగుంట పాఠశాలకు చేరుకుని నిరసన తెలియచేసారు..పాఠశాల విద్యార్థులు 123-ప్రీ ప్రైమరీ విద్యార్థులు19 మంది మొత్తం142 మంది విద్యార్థులున్న పాఠశాల నుండి టీచర్ బదిలీతో రేగుంట పాఠశాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్, కల్వకుంట్ల సంజయ్‌లికు రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ - స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు లిగనవేని మల్లేష్ యాదవ్ తెలియచేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ DEO, MEO లతో మాట్లాడి బదిలీని నిలిపివేయడంతో నిరసన కార్యక్రమాన్ని ఆపివేశారు అనంతరం మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, బొల్లారపు నరహరి రేగుంట గ్రామస్తులు మాట్లాడుతూ బదిలీ నిలిపివేతను ఇలాగే కొనసాగించాలని మధ్యపెట్టి మళ్ళీ బదిలీచేస్తే ధర్నా చేసిన్యాయం జరిగేలా పోరాడతామని అన్నారు.. విద్యార్థుల బాగు కోసం బదిలీ నిలిపివేతకు కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో..ఎండీ భసీర్, కుక్కుదుగు అశోక్,దురిశెట్టి ప్రకాష్,శ్రీనివాస్, దండికే వెంకటేష్,పిప్పెర రమేష్,నాగరాజుఆరెళ్ల చిన్న శంకర్, మహిళా పేరెంట్స్ పాల్గొన్నారు..

# మృతుడు కుటుంబానికి పరామర్శ...

## అధైర్య పడవద్దు ధైర్యంగా ఉండాలి అండగా మేముంటాం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మోహనరావు పటేల్.....



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మోహన్ రావు పటేల్

నిర్మల్ జిల్లా.తానూర్ జులై 17 అమృత్ తెలంగాణ తనూర్ మండలంలోని వాడగావ్, గ్రామానికి చెందిన కదం మారుతీరావు పటేల్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసాక అయన కుమారుడు వెంకట్రావు పటేల్, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆదార్య పడకుండా ధైర్యం ఉండాలని చెప్పారు. వారితో పాటు మండల నాయకులు శివాజి పటేల్, రమేష్ పటేల్, జ్ఞానేశ్వర్ మొగ్లీ తదితరులు పాల్గొన్నారు

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.

ద్విచక్ర వాహనాలను దొంగలించిన, దొంగలించబడిన ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన నేరమే.

8 మంది పై జైనథ్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు, ఏడుగురి అరెస్ట్, నలుగురి రిమాండ్

నిందితుల్లో ఒక మైనర్.

12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

జల్సా లకు అలవాటు పడి, మెకానిక్ వృత్తిని అడ్డుగా పెట్టుకుని దొంగతనాలు చేస్తున్న ముఠా.

చాకచక్యంగా పట్టుకున్న జైనథ్ పోలీసులు, అభినందించిన జిల్లా ఎస్పీ.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

ద్విచక్ర వాహనాల ను దొంగలించిన నిందితుల వివరాలు :

A-1: సుమిత్ సకర్కర్, వయసు: 20, వృత్తి: మెకానిక్, బేల (అరెస్ట్)

A-2 మైనర్, వయసు: 17, (మైనర్),బేల.

A-3: కృష్ణ తాన్బా నఖతే, వయసు: 19, వృత్తి: కూలీ, మహారాష్ట్ర. (అరెస్ట్)

A-4: సలీం, వయసు: 30,బేల. (అరెస్టు చేయాల్సి ఉంది)

A-5: షేక్ షకీల్, వయసు: 29, వృత్తి: డ్రైవర్ (అరెస్ట్),బేల.

దొంగ వాహనాలను కొన్న నిందితులు.

A-6: అబ్రార్ ఖాన్, వయసు: 27, వృత్తి: స్క్రాప్ వ్యాపారం ( అరెస్టు)

A-7: షేక్ ఇబ్రహీం హాజీమియా, వయసు: 33, వృత్తి: స్క్రాప్ వ్యాపారం ( అరెస్టు)

A-8: సాయి, వయసు: 22, వృత్తి: మెకానిక్ ( అరెస్టు)

జల్సాలకు అలవాటు పడి మెకానిక్ వృత్తిని అడ్డుగా ఉంచుకొని దొంగతనాలకు చేస్తున్న ముఠా ను జైనథ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ జైనథ్ పోలీస్ స్టేషన్ను సందర్శించిన సందర్భంగా ఒక పత్రిక ప్రకటన ద్వారా వివరాలను వెల్లడించారు. బేల మండలానికి చెందిన మెకానిక్ A1 సుమిత్, మరియు వారి మిత్రులు మైనర్ సలీం షకిల్ లతో కలిసి మహారాష్ట్ర కు చెందిన కృష్ణతో గ్యాంగ్ గా ఏర్పడి ఆదిలాబాద్ వన్ టౌన్ బేల జైనథ్ కోర్ట్ణ మండలాలలో దొంగతనాలు చేస్తూ, వాహనాలకు ఇంజన్లు మారుస్తూ ఇతరులకు అమ్ముతూ నేరాలకు పాల్పడడం జరిగిందని తెలిపారు. నిందితులందరినీ జైనథ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని అదేవిధంగా నిందితుల వద్ద నుండి వాహనాలను కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 12 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

పూర్తి వివరాలలో

ఫిర్యాదుదారు మద్దులవార్ రమేష్ S/o నారాయణ జైనాథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తాను శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయం వద్ద పార్క్ చేసిన తన Hero Honda Splendor Plus మోటార్ సైకిల్ (నంబర్: AP01AA-0466) ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని తెలిపారు. ఫిర్యాదు అందుకున్న SI జైనాథ్, కేసు Cr.No.184/2025 U/s 303(2) BNS ప్రకారం నమోదు చేశారు.

తేదీ 17-07-2025 ఉదయం 04:00 గంటల సమయంలో జైనాథ్ SI సిబ్బందితో కలిసి జైనాథ్ మండల పరిధిలో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న సమయంలో దీపాయిగూడా చౌరస్తా వద్ద ముగ్గురు వ్యక్తులు బైక్ పై అనుమానాస్పదంగా ప్రయాణిస్తూ కనిపించగా, పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వెంటపడుతూ వారిని పట్టుకున్నారు.

వారిని విచారించగా, A-1 సుమిత్ సకర్కర్ (వయసు 20, వృత్తి: మెకానిక్) bike mechanic గా పనిచేస్తూ, దహేగావ్ గ్రామానికి చెందిన మైనర్ మరియు షేక్ షకీల్‌తో స్నేహం పెంచుకున్నాడు. వీరితోపాటు A 4 సలీం అనే వ్యక్తి తో కలిసి దొంగతనాలను చేయడం ప్రారంభించారు. అనంతరం వీరందరూ కలిసి మోటార్ సైకిల్‌లు చోరీ చేసి అవి డబ్బుగా అమ్మేలా ఒక పథకం రచించారు. A-1 తన స్నేహితుడు మహారాష్ట్రకు చెందిన నఖతే కృష్ణ అనే మరో వ్యక్తిని కలిసి ఇదే పథకం వివరించి అతడిని కూడా చోరీలకు భాగస్వామిగా చేసుకున్నాడు. వారు మహారాష్ట్రలోని దుర్గడి గ్రామానికి వెళ్లి అక్కడి నుంచి కలిసి వివిధ ప్రాంతాలలో మోటార్ సైకిళ్లు దొంగిలించేవారు. దొంగిలించిన వాహనాలను స్క్రాప్ వ్యాపారులకు అమ్మేవారు.

పోలీసులు మొత్తం 12 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో A-1, A-3, A-5 నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు, మరియు ఒక మైనర్ ను జువెనైల్ హోమ్‌కు తరలించారు. A-2, A-6, A-7, A-8 నిందితులకు BNSS సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు నందు ప్రతిభ కనబరిచిన జైనథ్ సిఐడి సాయినాథ్ మరియు ఎస్ఐ గౌతమ్, సిబ్బంది వికాస్, నరేష్, లను ప్రత్యేకంగా అభినందించారు.

# నడిమి చెరువు అలుగు మరమ్మతులు చేపట్టండి....నర్సాపూర్ జి గ్రామస్తుల డిమాండ్



ధ్వంసం అయిన అలుగు దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్,జి జూలై 17 . అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని నడిమి చెరువు అలుగు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ చెరువు అలుగును తక్షణమే మరమ్మతు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరమ్మతులు చేపడితే చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, చేపల పెంపకానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని, తద్వారా బోయ కులస్తులకు మెరుగైన జీవనోపాధి లభిస్తుందని గ్రామస్తులు అంటున్నారు. ప్రస్తుతం అలుగు శిథిలావస్థలో ఉండటంతో చేపల పెంపకం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, చెరువులో నీటి మట్టం పెరగడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, ఇది వ్యవసాయం చేసే రైతులకు సాగునీటి కొరతను తీర్చి, పంట దిగుబడులను పెంచుతుందని వారు పేర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి, నడిమి చెరువు అలుగు మరమ్మతులకు తక్షణ నిధులు కేటాయించి పనులను చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వేతనాలు అందించాలని వినతి..

ముధోల్ :అమృత్ తెలంగాణ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి సిబ్బందికి వేతనాలు రాకపోవడంతో తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎంపిడిఓ శివ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకం టిఎ లు,కంప్యూటర్ ఆపరేటర్ లు, పిల్డ్ అసిస్టెంట్ ల కు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేద ని వారు పేర్కొన్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న మాకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నామని వారు వాపోయారు. ఉపాధి పని జరిగే ప్రదేశాల్లో అక్రమాలకు తావివ్వకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ,కూలీలతో సమానంగా పనులు పర్యవేక్షిస్తున్న సకాలంలో వేతనాలు అందడం లేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల వేతనాలు అందక. పస్తులుండాల్సిన దుస్థితి నెలకున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శిరీషారెడ్డి, టిఎ లు భాస్కర్ రెడ్డి, యోగేష్, దేవిదాస్, శ్రీలక్ష్మి, పీల్డ్ అసిస్టెంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

# సఖి సేవలపై సమీక్ష.

**అతివలకు ఆపద కాలంలో అండగా ఉండాలని ఆదేశం.**
**సఖి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ.**
**మహిళలపై జరుగు నేరాలకు అడ్డుకట్ట వేస్తూ వారికి అండగా ఉండాలని ఆదేశం.**
**సఖి కేంద్రం ద్వారా పోలీసు సహాయం, న్యాయ సలహా, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, కౌన్సిలింగ్ సేవలు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆపత్కాలంలో ఉన్న అతివలకు అండగా ఉండాలని సఖి కేంద్రం సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ చౌరస్తానందుగల సఖి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ సఖి కేంద్రం ద్వారా కుటుంబ కలహాలతో ఉన్న మహిళలకు మరియు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ సేవలు అందించబడతాయని, కౌన్సిలింగ్ ద్వారా సంపరిష్కారం కానీ సందర్భాలలో పోలీసు సహాయం మరియు న్యాయ సహాయంతో అతివలకు తగు న్యాయం చేకూర్చే సేవలు లభిస్తాయని ఎలాంటి ఆపద సందర్భంలోనైనా అతివలు సఖి కేంద్రాన్ని సంప్రదించిన యెడల వైద్య సదుపాయం మరియు వసతి సదుపాయం ఉంటుందని తెలిపారు. మహిళలు యువతులు చిన్నారులు ప్రతి ఒక్కరూ సఖి కేంద్రాన్ని యొక్క సేవలను ఆపద సమయంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయాలలో డయల్ 100 సేవలు లేదా సఖి కేంద్రం కై 181 నెంబర్ పై సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకులు మరియు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, సఖి సెంటర్ సిబ్బంది లావణ్య, సంఘమిత్ర, అక్షయ్, నాగమణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లాలో ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులను ఉపాధిహామిలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ ఆయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా, చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు. పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు. రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగు పై ఎటువంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందివ్వాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇన్ చార్జి డిఆర్డివో శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ప్రియునిక్ కంపెనీ డీజీఎం, క్షేత్రస్థాయి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు అనుకూలమైన, శుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని, పిల్లలు ఆనందంగా ఉండేలా కేంద్రాల్లో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ఆట బొమ్మలు ఉండేలా చూడాలని సూచించారు. సరైన లైటింగ్, నాణ్యమైన, రుచికరమైన ఆహారం, శుభ్రత, పచ్చదనం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీడీపీఓలు నాగమణి, నాగలక్ష్మి, సరిత, అంగన్వాడీల పర్యవేక్షకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి




తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అని పార్టీ కార్యకర్తలందరూ ఐక్యమత్యంగా ఉండి ఎన్నికలకు సిద్ధం కావాలని నాగర్ కర్నూల్ మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. నాడు తెలంగాణ కోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అనీ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని విధాలుగా మన రాష్ట్రాన్ని దేశంలోని అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు.

నా రాజకీయ జీవితంలో కష్టసుఖాల్లో నాకు తోడ్పాటునందిస్తున్న వారిని నా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మాట ఇస్తూన్న పార్టీలో ఉండి అడ్డదారులు తొక్కే అవకాశ వాదులను గుర్తు పెట్టుకుంటానని అన్నారు. ఎవరి లెక్కలు వాళ్లకు అప్పజెప్పేందుకు మీరందరూ సహకరించాలని అన్నారు. స్థానిక ఎన్నికలకు సిద్ధం కావలసిన సందర్భం వచ్చిందని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎంత ఘోరంగా విఫలమైందో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. గత సంవత్సరం కేంద్రం నుంచి గాని, రాష్ట్రం నుంచి గాని గ్రామాలకు ఒక్క పైసా ఇవ్వలేదు ఏం పని చేశారని కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడుగుతారు.

గ్రామాల్లో ఉన్న సమస్యలను వారు ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు, అలాంటి పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి అవకాశమిస్తే అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే బీజేపీ నాయకులు ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కావడం లేదు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే అని ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాంగ్రెస్ పెట్టే అక్రమ కేసులకు అరాస్మెంట్లకు నాయకులు భయపడే అవసరం లేదన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఇక నుంచి మన ఇలాకాలో కాంగ్రెస్ బీజేపీల కథలు నడవనిచ్చేది లేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. గ్రామాల్లో ఎలాంటి సభలు, సమావేశాలు పెట్టాలంటే పోలీసులు లేకుండా ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు గాని కాంగ్రెస్ నేతలు సభలకు సమావేశాలకు రావడంలేదు. బీఆర్ఎస్ హయాంలో 72 వేల కోట్ల రైతు బంధు ఇవ్వడం జరిగింది. 28 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని ఏనాడు కూడా కేసీఆర్ ప్రచారాల ఆర్భాటం చేయలేదు. రేవంత్‌రెడ్డి మాత్రం ఏదీ చేయకుండానే ప్రకటనలకు పరిమితం అవుతున్నారు. ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని కొందరు అధికారులు అతిగా వ్యవహరిస్తున్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అతి చేసేవారు గుర్తుంచుకోవాలి.

మన ప్రభుత్వం నిధులు కేటాయించి నిర్మించిన వాటికే ప్రారంభోత్సవాలు చేయటం సిగ్గుచేటు అన్నారు. పల్లె ప్రగతి పట్టణ ప్రగతి తో గ్రామాలు పట్టణాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాము కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలను, గ్రామాలను గాలికొదిలేసింది. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిన ఘనత రేవంత్ సర్కార్‌కే దక్కుతుంది. పూర్తి స్థాయిలో రైతు భరోసా, రుణమాఫీ అమలు కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పైన గడుస్తున్నా పేదల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలేదు పింఛన్ 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు రూ.2,500లు, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను, మోసపూరిత హామీలను ప్రతి కార్యకర్త ఎండగట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరుపున పోరాటం చేస్తాం అని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు నాగం శశిధర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ హన్మంత్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ పార్టీ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు,

రైతు బంధు అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, సర్పంచుల సంఘం అధ్యక్షులు, అన్నీ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా దశల వారిగా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో పాయల్ శంకర్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే తిరుమలలో తలనీలాలు సమర్పిస్తామని జైనథ్ మండలం ఆడ గ్రామస్తులు మొక్కుకోగా.... ఇటీవల దాదాపు 150 మంది తిరుపతి వెళ్లి స్వామివారికి తలనీలాలు సమర్పించారు. ఈ నేపథ్యంలో గురువారం గ్రామంలోని ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఎమ్మెల్యే దంపతులు పూజా లో పాల్గొని వ్రతాన్ని ఆచరించారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. గ్రామస్తులు తమపై చూపిన ఆదరాభిమానాలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ..... నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. తనపై ప్రజలు ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, అందుకు తగ్గట్లుగానే ఆదిలాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. స్వామివారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగుల ధర్నా




తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం ఎన్.పిఆర్.డి వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల కురుమయ్య, గౌరవ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వికలాంగుల పెన్షన్ 6 వేల రూపాయలకు పెంచాలని పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని మూసివేసిన టీసీపీసీ సెంటర్లను తిరిగి తెరవాలని కొత్త టీసీపీసీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పురుష వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాలని శారీరక వికలాంగుల ఉద్యోగ రోస్టర్ పాయింట్ల పదికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : బుడుమ శ్రీశైలం




బొమ్మలరామారం :అమృత్ తెలంగాణ: ఈనెల 22, 23 తేదీలలో రాయగిరి గ్రామంలోని లింగ బసవ గార్డెన్లో జరిగే జిఎంపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలను కోరుతూ బొమ్మలరామారం మండలంలోని రామలింగపల్లి గ్రామంలో సంబంధిత కరపత్రాలను గురువారం జిఎంపిఎస్ మండల అధ్యక్షులు బుడుమ శ్రీశైలం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గొర్ల కాపరుల సమస్యల పరిష్కారం కోసం దశాబ్దం కాలంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి 1016, 559 జీవోల ను తీసుకొచ్చిందన్నారు. 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని, నేషనల్ లైవ్ స్టాక్ విషయంలో గొల్ల కురుమలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, గొర్రె మేకల పెంపకానికి ప్రాతన్యత ఇవ్వాలని కోరారు.

# బాధితుని బంగారు ఆభరణాలు అప్పగింత: ఎస్ఐ ప్రసాద్

పెద్దవూర :అమృత్ తెలంగాణ: బంగారు ఆభరణాలు ఆటోలో పోగొట్టుకున్న బాధితులకు ఎస్ఐ ప్రసాద్ అప్పగించారు. ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పర్వేదుల గ్రామానికి చెందిన వేముల సింహాచలం భర్త కనకయ్యతో కలిసి మిర్యాలగూడలో ఉన్న కుమారుడు ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో 2.5 తులాల బంగారు గొలుసు, 15 తులాల వెండి, కాళ్ళ పట్టీలు, రెండు తులాల వెండి మెట్టలు, చిన్న ముక్కుపుడక తీసుకొని ఒక సంచిలో పెట్టుకొని పర్వేదుల గ్రామంలో 10 గంటల సమయంలో ఒక ఆటో ఎక్కి పెద్దవూరకు వచ్చినారు. అక్కడ తొందరపాటులో ఆటో దిగి బంగారు వెండి ఆభరణాలు గల సంచిని ఆటోలోనే మర్చిపోయారు. కొద్దిసేపటి తర్వాత సంచి మర్చిపోయిన విషయం తెలుసుకొని వెంటనే వారు పెద్దవూరపోలీస్ స్టేషన్ వచ్చి పిర్యాదు చేశారు.

పెద్దవూర ఎస్ఐ ప్రసాద్ వెంటనే పెద్దవూర టౌన్లో, పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసినటువంటి సీసీ కెమెరాలు పరీక్షించి, దంపతులు వచ్చిన ఆటోను గుర్తించడం జరిగింది. ఆలోపే ఆటో మల్లెపల్లి, చింతపల్లి మీదుగా హైదరాబాద్ వెళుతున్నట్లు గుర్తించి చింతపల్లి పోలీస్ వారికి సమాచారం తెలియపరిచినారు.

# కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన




భువనగిరి :అమృత్ తెలంగాణ: భారతదేశ జనాభా పరిస్థితి ప్రస్తుతం భారతదేశం జనాభా పరంగా దాదాపు 150 కోట్లు కలిగి ఉండటం వల్ల, వనరుల కొరత, ఉపాధి, గృహం, విద్య, పర్యావరణ మార్పులపై తీవ్ర ప్రభావాలు చూపుతోంది. అందువల్ల ప్రతి ఒక్కరూ "ఒక్క బిడ్డ ముద్దు – మరొక బిడ్డకు హద్దు" అనే నినాదాన్ని పాటిస్తూ కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన జనాభా నియంత్రణ ప్రాముఖ్యత పై హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 11 జూలై 2025 నుండి 18 జూలై 2025 వరకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యధికంగా నార్మల్ డెలివరీ లో జరిగాయో అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ప్రజలకి సరిగా వైద్యం చేస్తున్నట్లు అన్నారు.

గత విద్యా సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని ప్రభుత్వ స్కూల్స్,హాస్టల్ లలో మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేద్దాం అన్నారు. అందరూ మెడికల్ ఆఫీసర్స్ అందరూ ఈ విద్యా సంవత్సరంలో మాతో పాటు కలిసి హాస్టల్ నిద్ర చేయాలనీ, కొత్తగా హాస్టల్స్ లో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులతో మాట్లాడాలని, హోమ్ సిక్ గా ఉన్నవాళ్ళకి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. మండలాల్లో ఉన్న సి హెచ్ సి సెంటర్స్, పి హెచ్ సి సెంటర్స్ లలో కచ్చితంగా మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉండాలి కొంత మంది మధ్యాహ్నం తర్వాత వెళ్లిపోతున్నారు కొన్ని పి హెచ్ సి లలో ఓపి కూడా సరిగా ఉండటం లేదు అలాంటి సెంటర్ లలో ఓపి పెరగాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీ సంఖ్య కూడా పెరగాలని, ఆసుపత్రి లలో కూడా ప్రైవేట్ ఆసుపత్రి ల కంటే మెరుగైన వైద్య సదుపాయాలు ఉన్నాయని, వర్షాకాలం లో ప్రజలు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు.

వచ్చే 15వ ఆగష్టు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అత్యధికంగా చేసిన వారికి, ఓపి సేవలు ఎక్కువగా అందించిన వారికి మాత్రమే క్రైటీరియా తీసుకొని అవార్డులు ప్రధానం చేయబడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ మనోహర్, డా. యశోద, ప్రోగ్రాం ఇన్‌చార్జ్, డా. సాయి శోభ, డా. శిల్పిని, డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డెమో అంజయ్య, హెల్త్ ఎడుకేటర్స్ వసంతకుమారి,సత్యనారాయణ, సాయి రెడ్డి వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ స్కూల్ స్టూడెంట్స్ కు ట్యాబ్ ల పంపిణీ..



బజార్ హత్నూర్: అమృత్ తెలంగాణ: మండలంలోని జాతర్ల గ్రామంలోని స్పోర్ట్స్ స్కూల్, మాడగూడ గ్రామంలోనీ గిరిజన ఆశ్రమ హై స్కూల్ లోని విద్యార్థులకు గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ ట్యాబ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ గోడం నగేష్, ఓఎన్జీసీ సంస్థ సహకారంతో విద్యార్థులకు ట్యాబ్ లను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూళ్లలోని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ట్యాబ్ లను అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నానం రమణ, కేవల్ సింగ్, ఈశ్వర్, నాగోరావు, టీచర్లు, స్టూడెంట్లు, పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు..




జన్నారం :అమృత్ తెలంగాణ: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవహారంలో అనవసరంగా కొందరు పనిగట్టుకుని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, వెడ్మ ఫౌండేషన్ పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు చేస్తూ బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కు మరియు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఎటువంటి సంబంధం లేదని, కావాలనే కొందరు సోషల్ మీడియాలో అబద్దాపు ప్రచారాలు చేస్తున్నారని అట్టి వారిపై కఠినర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుధాకర్ నాయక్, మచ్చ శంకరయ్య, దుమల్ల రమేష్, నందు నాయక్, మామిడిపెల్లి ఇందయ్య, లకావత్ తిరుపతి ,షాకీర్ అలీ ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వింత వ్యాధితో మందలో 20 మేకల మృతి..





భైంసా :అమృత్ తెలంగాణ: మండలంలోని ఇలేగామ్ గ్రామంలో వింత వ్యాధితో కదం దత్తురామ్ కు చెందిన 20 మేకలు ఒకే రోజు మృతి చెందాయి. దీంతో బాధిత రైతు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు నష్ట పోవాల్సి వచ్చింది. మేకలకు 105 జ్వరం ఉండడం, సొల్లు కారడం, దగ్గుతో మేకలు మృతి చెందుతున్నాయని దీన్ని సిసిపిపి. వ్యాధిగా నిర్ధారించినట్లు పశువైద్య ఆధికారి విఠల్ తెలియజేశారు. మృతి చెందిన మేకలకు పోస్టుమార్టం చేశారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు లేకపోవడంతో బాధిత రైతు తన మేకలకు చికిత్స చేయించుకోవడానికి 20 వేల రూపాయల వరకు ఖర్చు చేశాడు. మేకలకు వింత వ్యాధి రావడం తో మేకల కాపారులు ఆందోళన కు గురవుతున్నారు.

# పొట్టి నిక్కరులో అందాల వేదిక




2006 నుంచి సినిమా ప్రపంచంలో కొనసాగుతున్న అందాల వేదిక మొదట్లోనే క్యూట్ హీరోయిన్ గా మంచి గుర్తింపును అందుకుంది. అంతేకాకుండా వచ్చిన కొత్తలోనే ఈ బ్యూటీ విభిన్నమైన తరహాలో సినిమాలు చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంది. కేవలం మాస్ కమర్షియల్ సినిమాలో మాత్రమే కాకుండా హారర్ సినిమాలు కూడా చేసింది. ముఖ్యంగా రాఘవ లారెన్స్ తో చేసిన ముని సినిమా ఆమెకు బాగా కలిసి వచ్చింది. ఇక తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా తమిళ్ తెలుగు అలాగే కన్నడ చిత్ర పరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంది. ఆమె కెరీర్ లో పెద్దగా స్టార్ హీరోలతో సినిమాలు చేయకపోయినప్పటికీ కూడా మీడియం రేంజ్ హీరోలతో మాత్రం బాగానే వర్క్ చేసింది. ఇక తెలుగులో అయితే బాణం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు అందుకుంది. అప్పట్లో మాత్రం చాలా క్యూట్ లుక్ తో ఆకట్టుకునేది. కానీ ఇప్పుడు మాత్రం వేదిక పూర్తిస్థాయిలో తన స్టైల్ ను మార్చేసింది. గ్లామరస్ బ్యూటీల నుంచి పోటీ ఎక్కువ రావడంతో ఆమె కూడా గ్లామర్ డోస్ పెంచే ప్రయత్నం చేస్తుంది. మూడు పదుల వయసు దాటినా కూడా ఇంకా 16 ఏళ్ల అమ్మాయి తరహాలోనే కనిపిస్తూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అమ్మడు అలాగే పొట్టి జీన్స్ నిక్కర్ లో చాలా అందంగా కనిపించింది. గతంలో బికినీ అందాలతో కూడా మైమరిపించిన బ్యూటీ ఇప్పుడు ఈ లుక్ లో మాత్రం చాలా ఘాటుగా ఉంది అంటూ ఫాలోవర్స్ అయితే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక వేదిక ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ముఖ్యంగా కన్నడ తమిళ ఇండస్ట్రీలో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం అయితే తెలుగు తమిళ్ హిందీలో కలిపి మొత్తంగా 6 సినిమాలో అయితే చేస్తోంది. ముఖ్యంగా తమిళ్ తెలుగులో జంగిల్ అనే ఒక ద్విభాషా సినిమా కూడా చేస్తోంది. అలాగే కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఈ బ్యూటీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# నివేదా నేచురల్ లుక్స్.. కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్..!



కోలీవుడ్ అందాల భామ నివేదా పేతురాజ్ సినిమాలతో ఎంత సందడి చేస్తున్నా తన నో మేకప్ లుక్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ వారి రియల్ ఫేస్ అదే నండి నో మేకప్ లుక్ ని చూపించడానికి ఇష్టపడరు. కానీ నివేదా మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. తను షూటింగ్ టైం లోనే మేకప్ తో కనిపిస్తుంది మామూలు టైం లో మాత్రం నో మేకప్ అంటుంది. అంతేనా తన మేకప్ లెస్ పిక్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసి హంగామా చేస్తుంది. హీరోయిన్స్ ని ఎలాగైనా ఇష్టపడే వారి ఫ్యాన్స్ ఈ మేకప్ లెస్ ఫోటోస్ కూడా లైకులు కొట్టేస్తుంటారు. ఈ క్రమంలోనే నివేదా పేతురాజ్ ఈ మేకప్ లెస్ పిక్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడింది. లేటెస్ట్ గా అమ్మడు వైట్ అండ్ వైట్ నైట్ వేర్ లో క్యాజువల్ లుక్ తో ఫోటో షూట్ చేసింది. అలా సరదాగా దిగి తన సోషల్ మీడియాలో షేర్ చేసినట్టు ఉంది. ఇలా షేర్ చేసిందో లేదో అలా ఆమె ఫ్యాన్స్ వాటిని వైరల్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో సూపర్ టాలెంట్ ఉన్న హీరోయిన్ గా నివేదా తనకు తగిన ఛాన్స్ లు అందుకుంటుంది. తన దాకా వచ్చిన ప్రతి అవకాశాన్ని కాదనకుండా చేస్తూ మెప్పిస్తున్న నివేదా పేతురాజ్ ప్రస్తుతం తెలుగులోనే దూసుకెళ్తుంది. ఆల్రెడీ కోలీవుడ్ లో తన టాలెంట్ చూపించిన అమ్మడు ఇప్పుడు టాలీవుడ్ లో తన సత్తా చాటుతోంది. సినిమాతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర అవుతుంది నివేదా పేతురాజ్. విశ్వక్ సేన్ హీరోగా వస్తున్న ధంకీ సినిమాలో నటిస్తున్న నివేదా ఆ తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమని ఎగ్జైట్ అవుతున్న నివేదా పేతురాజ్ ఇక్కడ వరుస ఛాన్స్ లు వస్తే చెన్నై నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అవ్వాలని కూడా అనుకుంటుంది. తన నేచురల్ యాక్టింగ్ తో ఇచ్చిన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తూ వస్తున్న నివేదా ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా చూపించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. కెరీర్ లో ఫస్ట్ టైం ధంకీ సినిమాలో స్కిన్ షో చేసినట్టు తెలుస్తుంది. మరి ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ కూడా గ్లామర్ షో చేయడం మొదలు పెడితే మాత్రం అవకాశాలు వరుసగా వస్తాయని చెప్పొచ్చు.

# బాబోయ్.. మళ్లీ పెంచేసిన ముద్దుగుమ్మ



రాఘవేంద్ర రావు సినిమా కొత్త పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచింది. పెళ్లి సందడి మినిమం కలెక్షన్స్ ను కూడా రాబట్టలేకపోయింది. అంతే కాకుండా మినిమం పాజిటివ్ రివ్యూలు కూడా రాలేదు. పెళ్లి సందడి ఫెయిల్ అయినా కూడా శ్రీలీలా కు భలే క్రేజ్ దక్కింది. అందంతో పాటు డాన్స్ విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా అందమైన ముద్దుగుమ్మ శ్రీలీలా ను చూడగానే చూపు తిప్పుకోనివ్వని అందం ఆమె సొంతం. అందుకే అందమైన శ్రీ లీలా పెళ్లి సందడి ఫ్లాప్ అయినా కూడా ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయినా కూడా పారితోషికం పెంచిన ఘనత ఈ అమ్మడికే దక్కింది. ధమాకా సినిమా తో తాజాగా శ్రీలీలా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కు జోడీగా నటించిన ఆ సినిమా తో శ్రీలీలా క్రేజ్ మరింతగా పెరిగింది. దాంతో ఈ అమ్మడు మళ్లీ పారితోషికం పెంచేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. శ్రీలీలా కమర్షియల్ గా ధమాకా సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నేపథ్యంలో ఈ సారి మరింత ఎక్కువ రెమ్యూనరేషన్ ను పెంచినట్లుగా ఆమె తో సినిమా చేయబోతున్న వారు చెబుతున్నారట.




# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com